ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం శనివారం 18-5-2024 సంపుటి :1 సంచిక :259 పేజీలు : 4 వెల : 5-00



## మానవత్వం మరచిన తనయులు

- ఆస్తి పంపకాల్లో తేడాతో రెండ్రోజులు
- తల్లి దహన సంస్కారాలు నిలిపివేత
- చివరకు పంచాయితీ తెగడంతో దహనం
- సూర్యాపేట జిల్లాలో కలచివేసిన ఘటన

వివరాలు 2లో

## అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

మిగతా 2లో

- తనకు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం
- అమేథీతోనే ఉన్నాను..ఉంటాను కూడా
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఉద్వేగం



అమేథీ,మే17(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరఫున శు క్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు





## మేం హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

- ఇండియా కూటమి బలహీనతే మా బలం
- రామాలయాన్ని బుల్‌డోజర్లతో కూలుస్తామంటున్నారు
- అలాంటి వారికి ఓటర్లు బుద్ధి చెప్పాలి
- బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి
- యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

వివరాలు 2లో

## జగన్ ప్రమాణ స్వీకారం చేసేది అప్పుడే

విశాఖపట్నం: **ఆంధ్రప్రగతి**

ఈ ఎన్నికల్లో వైసీపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని మంత్రి బొత్స సత్యనారా యణ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే నెల 9న జగన్ సీఎంగా విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.వేదిక ఎక్కడో రెండు రోజుల్లో చెబుతానని అన్నారు. కేంద్రంలో తమ మీద ఆధారపడే ప్రభుత్వం రావాలని కోరుకుం టానని... ఇది తన స్వార్థమని తెలిపారు.పోలింగ్ సరళి చూస్తే వైసీపీకి 175 స్థానాలు పక్కా..ఉత్తరాంధ్రలో 34 కి 34 స్థానాలు తమవేనని చెప్పారు. రుషి కొండలో నిర్మించిన భవనాలు ఎలా ఉపయోగించుకోవాలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని



చెప్పారు.విశాఖలో జరిగిన ఘటన దురదృష్టమని అన్నారు. ఈ ఘటన లో రాజకీయ కోణం ఉంటే ముమ్మాటికీ తప్పేనని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల పోలీస్ పరిశీలకుడి నియామకంపై అనుమానం ఉందన్నారు. ఎంతో మంది అధికారులు ఉంటే రిటైర్డ్ అయిన అధికారిని పరిశీలకుడుగా నియమించడం అనుమానంగా ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించబోతున్నాం

- పాజిటివ్ ఓటు కారణంగానే పోలింగ్ శాంలో పెరుగుదల
- ఎన్నికల హింసకు కారణం ఇసి వైఫల్యమే
- కుప్పంలోనూ గెలుపు వైసిపిదే అన్న సజ్జల

అమరావతి,మే17**ఆంధ్రప్రగతి**

ఎన్నికల్లో విజయంపై తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని.. గత ఎన్నికల్లో గెలిచిన సీట్ల కంటే ఈ సారి ఎక్కువే గెలుస్తామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డి అన్నారు. అంతేకాదు కుప్పం లోనే వైకాపా విజయం సాధిస్తోందని అన్నారు. శు క్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఓటింగ్ సరళిని చూసి ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనుకోవద్దన్నారు. చంద్రబా బుకు ఆయన మీద ఆయనకే నమ్మకం లేదు. చంద్రబాబు



పూర్తిగా నెగిటివ్ క్యాంపెన్ చేశారు. జగన్ ప్రచారం ప్రజల్లోకి

- మిగతా 2లో పేజీలో

## విశాఖలోనూ ప్రశాంతతను దెబ్బతీసారు



- పిన్నెల్లి అరెస్ట్‌తోనే పల్నాడులో శాంతి
- పోలీసులు సరిగా వ్యవహరించకపోవడంతోనే సమస్యలు
- టిడిపి అధినేత చందరబాబు నాయుడు

అమరావతి,మే17ఆంధ్రప్రగతి

రాష్ట్రంలో పోలింగ్ అనంతరం వైసీపీ రౌడీల దాడులపై తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులను కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. చివరికి ప్రశాంతమైన విశాఖలో కూడా వైసీపీ మూకలు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ఇచ్చిన డబ్బులను నిరాకరించి టీడీపీకి ఓటు వేశారనే కారణంతో నలుగురిపై వైసీపీ మూకలు దాడులు చేశారని మహిళలపై కూడా పాశివికంగా దాడికి పాల్పడ్డారని చంద్రబాబు అన్నారు. ఈ దాడుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంవల్లనే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.

- మిగతా 2లో పేజీలో

## తెలంగాణలో యుద్ధం మిగిలే ఉన్నది..

### భూమి పుత్రుడు పుస్తకం ఆవిష్కరణలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ :**ఆంధ్రప్రగతి**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, రాష్ట్రంలో యుద్ధం ఇంకా మిగిలి ఉందని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు.రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పులు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల



శ్రీనివాస్‌యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన 'సన్ ఆఫ్ ద సాయిల్' (భూమిపుత్రుడు) పుస్తకాన్ని కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లిలోని

- మిగతా 2లో పేజీలో

# మానవత్వం మరచిన తనయులు

సూర్యాపేట,మే17 మానవత్వం మంట కలిసిపోతుంది. మానవ సంబంధాలు, విలువలు రోజురోజుకు దిగజారుతూ అంతరించిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఒకప్పుడు ప్రేమానురాగాలు ఉండేవి. రాను రాను డబ్బుపై వ్యామోహం పెరిగి బంధుత్వాలు తగ్గుకుంటూ వస్తున్నాయి. ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు.

కానీ చివరికి అలాంటి తల్లిదండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

కందులవారిగూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది. లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు . ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్తానని చెప్పడంతో.. మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుపట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది. తర్వాత ఆమె అంత్యక్రియలను నిర్వహించారు.

# ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించబోతున్నాం

(మొదటి పేజి (తరువాయి)

బలంగా వెళ్లింది. కుప్పంలోనూ వైఎస్సార్‌సీపీ గెలవబోతోంది. కుట్రపూరితంగా కేంద్రం సహాయంతో కొందరు అధికారులను తప్పించారు. ల్యాండ్ టైట్లింగ్‌పై చంద్రబాబు అర్థంలేని ఆరోపణలు చేశారు. చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదని సజ్జల పేర్కొన్నారు. పోలీసులు పెద్దారెడ్డి ఇంట్లోని సీసీటీవీలు ధ్వంసం చేయడం అన్యాయం. పెద్దారెడ్డి ఇంట్లో పోలీసులు సీసీ కెమెరాలు ధ్వంసం చేయడమేంటి?. దాడిపై ఈసీకి ఫిర్యాదు చేస్తున్నాం అని సజ్జల చెప్పారు. కౌంటింగ్‌లో అక్రమాలు జరుగుతాయని అనుకోవడం లేదు.. కౌంటింగ్‌లో అక్రమాలు జరిగితే ఎదుర్కొంటాం. ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఇప్పటికేనీ ఈసీ తప్పు సరిదిద్దుకుంటే మంచిందని సజ్జల హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. సాంప్రదాయ ఓటు బ్యాంక్ మావైపు ఉంది. మాకు కాన్ఫిడెన్స్ ఉంది, ఓవర్ కాన్ఫిడెన్స్ లేదు. ప్రజలు ఓటింగ్ లో పాల్గొన్న తీరు చూస్తుంటే మళ్లీ విజయం సాధిస్తాం. పోలింగ్ పర్సంటేజ్ పెరిగితే మేము ఓడిపోతామన్న భ్రమలో టీడీపీ ఉంది. మాపై వ్యతిరేకత ఉన్న వర్గాలు ఎక్కడా లేవు. ప్రజలు నమ్మటం లేదని చంద్రబాబు సూపర్ సిక్స్ గురించి ప్రచారం చేసుకోలేదు. వివేకా హత్య, ల్యాండ్ టైట్లింగ్ గురించి తప్ప తాను చేసే మంచి గురించి ఎక్కడైనా చెప్పాడా. సీఎం జగన్ చేసిన అభివృద్ధి సంక్షేమం అభివృద్ధి చూసి ఓటు వేయాలని అడిగారు. నన్ను చూసి నేను చేసిన మంచి చూసే ఓటు వేయాలని జగన్ అడిగారు. టీడీపీ గెలవడానికి ఉన్న ఒక్క కారణమైనా చెప్పగలరా అంటూ సజ్జల ప్రశ్నించారు. చంద్రబాబు కూడా ఎన్నికల్లో విజయం సాధిస్తామని చెప్పలేక పోతున్నారు. టీడీపీ కూటమి వలనే పోలింగ్ లో హింస జరిగింది. వారు చెప్పిన అధికారులే హింసకు కారణమయ్యారు. ఇప్పుడు వాళ్లనే ఈసీ తొలగించి చర్యలు తీసుకుంది. ఇంకా తొలగించాల్సిన వాళ్ళు కొందరు ఉన్నారు. పోలింగ్‌కు ముందు అడ్డగోలుగా అధికారుల బదిలీ చేశారు. అల్లర్లు జరిగాయి అంటే ఈసీ విఫలం అయ్యినట్లే. వీటి వెనుక చంద్రబాబు పాత్ర ఉన్నట్లే. ఈ-ఆఫీసు అప్ గ్రేడ్ చేస్తుంటే గవర్నర్‌కు లేఖలు రాస్తున్నారు. రికార్డులు మాయం అవుతున్నాయని పిచ్చి పిచ్చి లేఖలు రాస్తున్నారని సజ్జల ధ్వజమెత్తారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇంట్లో పోలీసులే సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. ల్యాండ్ టైట్లింగ్ గురించి ఎన్నికల తరువాత టీడీపీ ఎందుకు మాట్లాడటం మానేసింది?. ల్యాండ్ టైటలింగ్ అమలు చేయాలని నీతి అయోగ్ చెప్పింది. కౌంటింగ్ పక్రియ సజావుగా సాగాలంటే పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రాను తొలగించాలి. టీడీపీ కొంతమంది పోలీసులను తమ ఏజెంట్లుగా మార్చుకుంది. ప్రశాంతంగా కౌంటింగ్ జరగాలని కోరుకుంటున్నాం.

# అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

(మొదటి పేజి (తరువాయి)



అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు. ఐదో విడత పోలింగ్‌లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది. రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీ యాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, రాజ్యాంగమే ప్రజా వాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతులకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాంగానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 22-25 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు సాధించడం కూడా కష్టమేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయనున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చాలనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబం విధేయుడుగా పేరున్న కిషోరి లాల్ శర్మ పోటీ చేస్తుండగా, బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బీఎస్పీ అభ్యర్థిగా నాన్హె సింగ్ చౌహాన్ పోటీ పడుతున్నారు.

# మేం హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

లక్నో,మే17:రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు.ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు.

సమాజ్ వాదీ పార్టీ రాజకుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేం దుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోరు తున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవ ుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు.

# తెలంగాణలో యుద్ధం మిగిలే ఉన్నది..

(మొదటి పేజి (తరువాయి)

వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత గోసుల శ్రీనివాస్ యాదవ్‌ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని ప్రశంసించారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని, రచయితలు ప్రజల పక్షాన ఉండాలని కేసీఆర్ ఈ సందర్భంగా సూచించారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావ వ్యాప్తితో ఉద్యమం ఉధృతమైందని గుర్తు చేస్తూ మరోసారి కవులు, కళాకారులు ఏకం కావలసిన అవసరాన్ని గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటికి కాంగ్రెస్ సర్కారు తిరోగమన దిశగా ఆలోచించడాన్ని కేసీఆర్ తప్పుబట్టారు. కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు వివిధ వర్గాలు కాంగ్రెస్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో ప్రజలకు చిన్న ఇబ్బంది కలగకుండా పరిపాలన చేశామని ఈ సందర్భంగా కేసీఆర్ తన పాలన మజిలీలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, బాలమల్లు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకురావాలి

– కనకమేడల రవీంద్ర కుమార్



అమరావతి: రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్‌ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఏపీ ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ ( కోరారు.ఒకవైపు ఈసీ రాష్ట్ర ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా... మరోవైపు అధికార పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కొందరు స్థానిక పోలీసులు ఇంకా సహకారం అందిస్తున్నారని చెప్పారు.తాడిపత్రితో తనకు సంబంధం లేకపోయినా... రాజంపేట డీఎస్పీ చైతన్య చేస్తున్న అక్రమ దాడులపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పందించి వెంటనే తగిన యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలింగ్ రోజు నుంచి అనేక ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా... కేవలం మూడు నాలుగు ప్రాంతాల్లోనే అల్లర్లు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారని మండిపడ్డారు.ఉత్తరాంధ్రలో కూడా తెలుగుదేశానికి ఓటు వేశారని వైసీపీ రౌడీ మూకలు దాడులు చేస్తున్నారు... వారిపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేసి... నిందితులను అరెస్టు చేయాలని కోరారు. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేయడంతో సరిపెట్టకుండా ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇచ్చిన చాలా ఫిర్యాదులపై ఈసీ సమయానుకూలంగా స్పందించి ఉంటే... కొంత వరకు వైసీపీ దౌర్జన్యాన్ని నివారించగలిగే వారని తెలిపారు. రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరపడంలో అధికార యంత్రాంగం విఫలం అవ్వడానికి కారణమన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ విషయంలో పలు అంశాల్లో సీఎస్ ద్వారా జోక్యం చేసుకోవడమేనని చెప్పారు.

# విజయసాయిరెడ్డికి ఏమైంది..?



నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి బరిలో నిలిచారు. ఎన్నికల పోలింగ్ అయిపో యాయి. అయితే విజయసాయిరెడ్డి ఎక్కడా కనిపించక పోవడం పట్ల ఓ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతుంది.నిత్యం అటు మీడియా లోనో... ఇటు సోషల్ మీడియాలోనే స్పందిం చే విజయసాయిరెడ్డి ప్రస్తుతం ఎక్కడ ఉన్నారని సదరు సర్కిల్‌లో ఓ ప్రశ్న అయితే క్తమవుతుంది.పోలింగ్ ముగిసిన అనంతరం రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలపై వైసీపీలోని పలువురు కీలక నేతలు స్పందిం చారని.. కానీ విజయసాయిరెడ్డి మాత్రం ఎందుకు స్పందించ లేదని సందేహం వ్యక్తమవు తుంది. అయితే ప్రతి విషయంలో స్పందించే విజయసాయిరెడ్డి ఇలా సైలెంట్‌గా ఉండడం వెనుకు ఏమైనా కారణాలున్నాయా? అని పొలిటికల్ సర్కిల్‌లో అనుమానం సైతం వ్యక్తమవుతుంది.లేకుంటే నెల్లూరులో తనకు ఓటమి తప్పదనే విషయం ఆయనకు ముందుగానే తెలిసిపోయిందా?.. అందుకే ఆయన సైడ్ అయిపోయారా? అని రాజకీయ వర్గాల్లో ఓ చర్చ కూడా నడుస్తున్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో మొత్తం అన్ని అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కానీ ఏడాది క్రితం ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ అనూహ్య విజయం సాధించారు.

అనంతరం నెల్లూరు జిల్లాలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఆ తర్వాత జిల్లాలో వైసీపీ పరిస్థితి కూడా అంతే వేగంగా మారిపోయాయి. అలాగే ఇటీవల ఎన్నికలకు కొద్ది రోజుల ముందు నెల్లూరుకు చెందిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు.

# విశాఖలోనూ ప్రశాంతతను దెబ్బతీసారు

(మొదటి పేజి (తరువాయి)

పల్నాడులో ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వైసీపీ రౌడీ మూకల ఇళ్లల్లో బాంబులు, మారణాయుధాలు పెట్టుకుని దాడులకు తెగబడుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పోలీసులు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మాచర్లలో మారణ హోమానికి కారణమైన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి పై కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేస్తే తప్ప దాడులు ఆగే పరిస్థితి లేదని అన్నారు. విజయవాడ భవానీపురంలో పోలింగ్ రోజు జరిగిన దాడి కేసులో నిందితుడు పోలీస్ స్టేషన్ నుంచి పారిపోవడం పోలీసుల ఉదాసీన వైఖరికి నిదర్శనమని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హింసలో నిందితులపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన పోలీస్ అధికారులను బదిలీ చేయడమే కాకుండా.. వారిపై కూడా కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

# కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదు



హైదరాబాద్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు అయింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు- 2023లో తనకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని చెప్పి కేఏ పాల్ మోసగించారంటూ అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.టికెట్ ఇస్తానని కేఏ పాల్త న నుంచి రూ.50 లక్షలు తీసుకున్నాడని రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు అయింది.

# మరణించిన ఉపాధి కూలీకి రెండు లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు టెంట్లు వెంటనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బరాయుడు తెలిపారు. అదేవిధంగా జాతీయ ఉపాధిలో పనిచేస్తున్న వంటి వెలగల గ్రామం పోలి పోలి మేరలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీ ఎస్ కూలూరు గ్రామానికి చెందిన పెద్ద పుల్లయ్య తండ్రి సుందరయ్య కుమారుడైన గుండె నొప్పితో పని చేస్తుండగా చనిపోవడం జరిగింది. కావున అధికారులు ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండు చేస్తున్నాం. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆ కూలీలను తోలుకొని పీడీ ఆఫీస్ ముందు ఆందోళనకు చెందుతామని దానికి ప్రభుత్వమే భరించాల్సింది ఉంటుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బరాయుడు తెలిపారు.

# సీట్ లేని పల్లె వెలుగు సర్వీసు బస్సులు

## -ఇబ్బందుల్లో ప్రయాణికులు.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం మే 17:కూర్చోడానికి సీట్లు లేని పల్లె వెలుగు బస్సుసర్వీస్ లో ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకెళితే నంద్యాల ఆర్టీసీ డిపో నుంచి సిరి వెళ్లమీదుగా మండల కేంద్రం రుద్రవరం కు బస్సులు నడుపుతు న్నారు. ఈ బస్సుల్లో కొంతమేరకు మాత్రమే సీట్లు ఉండడంతో ప్రయాణికులు కూర్చోడానికి లేక అలాగే నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుంది. రుద్రవరం నుంచి నంద్యాల దాదాపు 45 కిలోమీటర్ల దూరం ఉండడంతో ప్రయాణికులు అంత దూరం నిలబడలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నంద్యాల ఆర్టీసీ అధికారులు బస్సుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వెంటనే ఆర్టీసీ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని బస్సుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పట్టణ ప్రజలు సీజన్ వ్యాధుల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు చూడాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17: నంద్యాల పట్టణ ప్రజలు వచ్చే సీజన్లో అంటురోగాల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్ తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజలు అంటు రోగాల బారిన అతిసారా వ్యాధితో బాధపడుతున్నారు. మూడు రోజుల క్రితం ఎర్రగుంట్ల రామతీర్థంలో కలుషిత నీరు తాగి అక్కడి ప్రజలు అతి సారా వ్యాధి బారినపడి బాధపడుతున్నారు.

నంద్యాల టౌన్ లో అనేక వార్డులలో మంచినీటి కుళాయిలలో ఇప్పటికీ బురద నీరు మురికి నీరు రావడం జరుగుతుంది కాలువలలో పూడికలు తీయగా వర్షాల వల్ల కాలువలు నిండి రోడ్లపైకి మురికి నీరు రావడం జరుగుతుంది. అదేవిధంగా పట్టణములోని 42 వార్డులలో దోమల బెడద వల్ల అక్కడి ప్రజలు డెంగ్యూ మలేరియా విష జ్వరాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.

కనుక మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలు సీజన్ వ్యాధుల బారిన పడకుండా కాలువలలో పూడికలు తీసి మంచినీటి కులాయి పైపులు లీకేజీలు ఉన్నచోట మరమ్మతులు చేసి అన్ని వార్డులలో దోమల నివారణకు పాగింగ్ చేసి అంటూ రోగాల బారిన పడకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా మున్సిపల్ అధికారులకు తెలియజేయడం జరుగుతుంది.

# రోగ నిరోధక శాస్త్రవేత్త ఎడ్వర్డ్ ఆంటోనీ జెన్నర్ సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



ఆంధ్ర ప్రగతి డోన్ మే 17: మే 17న శాస్త్రవేత్త శ్రీ ఎడ్వర్డ్ ఆంటోనీ జెన్నర్ గారి జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త శ్రీ ఎడ్వర్డ్ ఆంటోనీ జెన్నర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారుఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనుసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.శ్రీ ఎడ్వర్డ్ ఆంటోనీ జెన్నర్ 17 మే 1749 న జన్మించారు. ఈయన ఆంగ్ల శాస్త్రవేత్త. జెన్నర్ మశూచి టీకాను ప్రవేశపెట్టిన మహనీయులు. ఆయన 'రోగ నిరోధక శాస్త్ర పితామహుడు' గా పేరు పొందారు. ఎడ్వర్డ్ ఆంటోనీ జెన్నర్ 26 జనవరి 1823 స్వర్గస్తులైనారు. విద్యార్థులు, యువత ఇలాంటి శాస్త్రవేత్తలను అనుసరించి వారి అడుగుజాడల్లో నడుస్తూ అనేక పరిశోధనలు చేసి దేశానికి సేవ చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# ప్రజల దృష్టి మరల్చి , తప్పుదోవ పట్టించే వ్రాతలు మానుకోవాలి

## -జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:

గత రెండు రోజులుగా ప్రముఖ దినపత్రికలలో వచ్చిన వార్తలలో వాస్తవం లేదని ఫ్యాక్షనిజానికి చోటు లేకుండా నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలలో ఏ ఎలక్షన్ లలో ఎప్పుడు జరగని విధంగా ఎలాంటి గొడవలు అల్లర్లకు తావులేకుండా రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసులు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని దానికి 2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలే నిదర్శనమని నంద్యాల జిల్లా ఎస్పీ తెలియజేశారు.

ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి జిల్లాలో రౌడీ షీటర్లకు, శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇస్తూ వారి యొక్క కదలికలను గమనిస్తూ ఉండడం జరిగిందని, మరియు ఎన్నికల నిబంధనల ప్రకారం శాంతిభద్రతలకు బంగం కలిగించే 8522 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని, అంతేకాక జిల్లాలోకి ప్రవేశించు ప్రధాన మార్గాలలో చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి అక్రమంగా నగదు, మద్యం,విలువైన వస్తువులు, బహుమతులు మొదలగునవి జిల్లాలోకి ప్రవేశించకుండా అడ్డుకట్ట వేయగలిగామని, నిరంతరం ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి టీం లను ఏర్పాటు చేసి సమస్యాత్మక ప్రాంతాలలో తనిఖీలు, గస్తీ నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, మరియు కేంద్ర సాయుధ బలగాలతో జిల్లాలోని అన్ని సమస్యాత్మక ప్రాంతాలలో సుమారు 324 సార్లు స్థానిక పోలీసుల సహాయంతో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా వారికి భరోసా కల్పించేందుకు పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని, అంతేకాక సమస్యత్మక ప్రాంతాలలో జిల్లాస్థాయి అధికారులతో ఎన్నికలలో ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో ఉన్న లైసెన్స్ ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పోలింగ్ రోజున ఎలాంటి గొడవలు జరగకుండా పోలింగ్ బందోబస్తు వచ్చిన సిబ్బందికి బ్రీఫింగ్ చేయడం క్యూఆర్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలతో గస్తీ నిర్వహించడం జరిగిందని మరి ముఖ్యంగా జిల్లాలోని పోలీస్ అధికారులు వారి సిబ్బంది నిష్పక్షపాతంగా, నిర్భయంగా జిల్లాలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగింది.కావున మీడియా మిత్రులు ప్రజల దృష్టిని మరల్చి తప్పుదోవ పట్టించే విదంగా నిరాధారమైన వార్తలను తమ దినపత్రికలలో ప్రచురణ చేయరాదని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# ఏ కంపెనీ విత్తనాల ద్వారా రైతు నష్టపోతారో ఆ కంపెనీ రైతుకు నష్టపరిహారం అందించాలి.

## -నష్టపరిహారం అందించని కంపెనీల పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.




ఆంధ్ర ప్రగతి గుంటూరు మే 17:ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. వాతావరణ శాఖ కూడా మరో ఐదు రోజులు పాటు భారీ వర్షాలు పడతాయని చెప్పకనే చెప్పింది. ఇక ఇదే అదునుగా ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పత్తి మిర్చి అలానే కూరగాయలకు కంపెనీలకు చెందిన పలు రకాల కంపెనీలు ఇక మార్కెట్లోకి వరుసగా వచ్చేస్తాయి. మా కంపెనీ విత్తనాలు బాగున్నాయంటే మా కంపెనీ విత్తనాలు బాగున్నాయంటూ ఉదరగొడుతూ ఎక్కడో ఒకచోట ఎక్కువగా పండిన పంటను రైతులకు చూపిస్తూ తమ కంపెనీ విత్తనాలను ఏకకాలంలో మొత్తం అమ్మేస్తారు. ఈ సందర్భంలో వ్యవసాయ శాఖ అధికారులు ఒక రెండు అడుగులు ముందుకేసి విత్తనాలు కొనేటప్పుడు రైతులందరూ కూడా కచ్చితంగా బిల్లులు తీసుకోవాలని చెప్పి మాట్లాడుతారు. ఆ తర్వాత కనిపిస్తే ఒట్టు. ఇక రైతులు కంపెనీలు చెప్పిన కల్లబొలి మాటలు విని వ్యవసాయ శాఖ చెప్పింది అంటూ బిల్లును తీసుకొని విత్తనాలు కొనేస్తారు. ఇక ఆట ఇప్పుడు మొదలవుతుంది పత్తి విత్తనాలు కానీ మిర్చి విత్తనాలు కానీ రైతులు సుమారు పదివేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు కొంటారు. పత్తి రెండు నుండి మూడు ఎకరాలు మిర్చి మూడు నుండి ఐదు ఎకరాలు రైతులు వేస్తారు. ఈ సందర్భంలోనే పత్తి లేదా మిర్చి విత్తనాలల్లో డొల్లతనం కనబడి ఆ వేసిన విత్తనం పండగ పోవడంతో రైతులు లబో దిబో అంటారు. ఇక వెంటనే వ్యవసాయ శాఖ కానీ అలానే ఉద్యాన శాఖ అధికారులకు సంబంధిత రైతులు ఫోన్లు చేసి మాట్లాడగ రెండు శాఖలు ఒకరిపై ఒకరు చెప్పుకోవడం మొదలు పెడతారు. ఇక వారి వంతు అయిపోయాక కంపెనీ వారు రంగంలోకి దిగుతారు దగ్గర్లో ఉన్న ఒక పెద్ద మనిషిని పట్టుకొని విత్తనాలకు సంబంధించి ఆ లాటు ఈలాటు బాగోలేదు అంటూ మాట్లాడుతూ రైతుకు కళ్ళ బొల్లి మాటలు చెప్పి బేర సారాలు కుదిరిస్తూ వచ్చే సంవత్సరం మొత్తం ఒక ఎకరానికి విత్తనాలు ఇస్తామంటూ చల్లగా జారుకుంటారు. మరి లక్షల రూపాయల ఖర్చు పెట్టిన రైతు పరిస్థితి ఏమిటి అని ఒక్కరు కూడా ఆలోచించరు వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు మాత్రం ఇలాంటి విషయంలో ఎందుకు రైతు పక్కన నిలబడకుండా రైతుకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉండి పోతున్నారో అర్థం కావడం లేదు. ఏది ఏమైనా రైతులకు అన్యాయం చేసే విత్తనాల కంపెనీలపైన చట్టపరమైన చర్యలు తీసుకొని రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు రైతులను దృష్టిలో ఉంచుకొని ఎవరైతే విత్తనాల వల్ల నష్టపోతారో ఆ కంపెనీ ద్వారా నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వాలు సహకరించాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు.

# కరువు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

## -ఖరీఫ్ సీజన్ కు సంభందించి అన్ని రకాల విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:

ఏపీ రైతు సంఘం డిమాండ్.

నంద్యాల జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల , అకాల వర్షాల వల్ల,గత సంవత్సరం వేసిన పంటలు పండక, రైతులు చాలా నష్టాలకు గురయ్యారు. రైతు సంఘాలు ఆందోళనలు చేయడం వల్ల, కొన్ని మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇంతవరకు ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టపరిహారం కానీ, ఇన్పుట్ సబ్సిడీ గానీ ఇవ్వలేదు. నష్టపరిహారము, ఇన్పుట్ సబ్సిడీతోపాటు అన్ని రకాల విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి. రమేష్ కుమార్. జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్ .జిల్లా ఉపాధ్యక్షుడు వి. సుబ్బారాయుడు, సహాయ కార్యదర్శి టి .వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు గత సంవత్సరం ఒకటికి రెండు మూడు సార్లు విత్తనాలు వేసి నష్టపోయి, చేసిన అప్పులు తీర్చలేక,రైతులు చాలా మంది జిల్లాలో ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని అన్నారు. ఈ సంవత్సరం ఇప్పటికే అప్పుడప్పుడు కురిసిన వర్షాల వల్ల రైతులు సాగుచేసుకొని, వచ్చే నెలలో విత్తనాలు వేయటానికి సిద్ధపడుతున్నారు. కానీ పాత అప్పులు కట్టందే, కొత్తగా అప్పులు ఇచ్చే పరిస్థితి లేనందువల్ల, రైతులు, కౌలు రైతులందరికీ సకాలంలో పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యాపారులు ఇప్పటికే నకిలీ విత్తనాలు తయారుచేసి, రైతులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, నకిలీ విత్తనాలను అరికట్టాలని,నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీలపైన క్రిమినల్ కేసులు పెట్టాలని,రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే వేసవిలో మామిడి పండ్లు దిగుబడి వచ్చే సమయాన ఈదురు గాలులతో అకాల వర్షాలతో అరకొర చేతికి వచ్చే సమయాన, మామిడి చెట్లు విరిగి మామిడికాయలు నేలరాలిపోవడం జరిగి, మామిడి రైతులకు ఎక్కువ నష్టం జరిగింది. అరటి తోటలు ఈదురు గాలలకు నేలకొరిగి అరటి సాగు రైతులకు కూడా అపార నష్టం వాటిల్లింది. కావున ప్రభుత్వం వెంటనే ఉద్యాన వన పంటల అధికారులతో సర్వే చేయించి, పంటల నష్ట పరిహారం రైతులకు వెంటనే ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల జిల్లా రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది.లేనియెడల రైతులతో కలిసి ఆందోళనలు చేసి నష్ట పరిహారం సాధించుకుంటామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని అన్నారు.

# మిషన్ భగీరథ పేరుతో అతిగా ప్రచారం

## ఫ్లోరైడ్ ప్రాంతాలకు నేటికీ కలగని విముక్తి - నక్కలగండి పూర్తయినే ఈ ప్రాంతానికి మోక్షం

నల్లగొండ,మే17 మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చివుంటే ఈ పాటికి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైబ్ భూతం అదుపులోకి వచ్చేది. కానీ బిఆర్ఎస్ పథకం ఆచరణ కన్నా ఆర్భాటపు ప్రచారానికి ప్రాధనా÷-యం ఇచ్చింది. మిషన్ భగీరథతో నల్లగొండ ఫ్లోరైడ్‌ను తరిమికొట్టామని అబద్దాలు అతిగా ప్రచారం చేశారు. నిజానికి శుద్ద జలం పంపిణీ జరిగితే తప్ప ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేలా కనిపించడం లేదు. ఇంటింటికి నీరు వస్తేనే ఇది దూరం అవుతుంది. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం కాగలదు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు గత ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరలేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. అందులో రెండు టన్నల్స్‌కు 1950 కోట్లతో ఇపిసితో టెండర్ పిలిచి జేపీ అసోసియేషన్స్ వారితో ఒప్పందం జరిగింది. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు.

## హింసపై ఈసీకి సీఈవో నివేదిక..

### కీలక నేతల అరెస్టులకు అవకాశం?




అమరావతి: ఎన్నికల అనంతరం జరిగిన హింసపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం ప్రాథమిక విచారణ పూర్తి చేసి ఈసీకి నివేదిక పంపింది. హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు ఏడీజీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటుచేసినట్టు సమాచారం.దీనిపై ఇవాళ రాత్రిలోగా అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇప్పటికే ప్రాథమిక విచారణ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. రేపటిలోగా పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో జరిగిన ప్రతి ఘటనపైనా సిట్.. ఈసీకి నివేదిక ఇవ్వనుంది. దాడులకు కారణమైన కొందరు కీలక నేతల అరెస్టులు జరిగే అవకాశముంది.విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న,అభ్యర్థులను గృహనిర్బంధంలో ఉంచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న బలగాలకు అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు.

## తెలుగు జాతికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. -నందమూరి రామకృష్ణ



లఆంధ్ర ప్రగతి అమరావతి మే 17: తాజాగా జరిగిన ఏపీ ఎన్నికల గురించి నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ ఒక వీడియో రిలీజ్ చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ అందరికీ శుభ దినం మొన్న జరిగిన ఏపీ ఎన్నికల్లో ఎన్నడు కనివిని ఎరుగని, మునుపెన్నడూ చూడని విధంగా ఓటింగ్ జరిగింది. తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాదు పక్కనున్న రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన తెలుగు వారందరూ ఈ ఓటింగ్ లో పాల్గొనేందుకు కదలి వచ్చారు. అలా కదిలి వచ్చిన తెలుగు జాతికి, తెలుగు యువతకి, తెలుగు మహిళలకు, ఓటరు మహాశయులు అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే ఈ రాక్షస పరిపాలన నుంచి విముక్తి కావడానికి మన రాష్ట్ర భవిష్యత్తు కోసం, మీ భవిష్యత్తు కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఎంతో కసితో మీరందరూ భారీ ఎత్తున చాలా దూరాల నుంచి తరలివచ్చారు. మీరందరూ తెలుగుదేశం కూటమి అభ్యర్థులకు భారీగా ఓట్లు వేసినందుకు కూటమి ప్రభుత్వం ఏర్పడి భారీ మెజారిటీతో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారు, ఇది తథ్యం. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులకు భారీ ఎత్తున ఓట్లు వేసి గెలిపిస్తున్నందుకు యువతీ యువకులకు, ఓటర్ మహాశయులకు తెలుగు జాతి మొత్తానికి పేరుపేరునా మా తెలుగుదేశం పార్టీ తరపున, కుటుంబం తరపున అందరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తూ మీ నందమూరి రామకృష్ణ.

## డయేరియా బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోండి.

### -నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టండి.

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 17:ప్రమాదకరమైన డయేరియా వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు డీఎంహెచ్వో, డిపిఓ, గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో డయేరియా బారిన పడకుండా ఉండేందుకు జాగ్రత్తలపై సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రామతీర్థం, యర్రగుంట్ల గ్రామాల్లో వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న బాధితులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కావడం వల్లే డయేరియా వ్యాధులు ప్రబలే అవకాశం వుందని త్రాగునీటి క్లోరినేషన్ తో పాటు మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ, మున్సిపల్ అధికారులను కలెక్టర్ సూచించారు. పైపులైన్ల లీకేజీల మరమ్మతులు, ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిశుభ్రంగా వుంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డయేరియా వ్యాధి బారిన పడకుండా సరైన సూచనలు, సలహాలివ్వాలన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిపిఓ మంజులవాణి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ ఇంటి నుంచి వీడియో వెలుగులోకి..

### 'హిట్‌మ్యాన్' అంటూ స్వాతీమాలీవాల్ పోస్టు



దిల్లీ: ఆప్ ఎంపీ స్వాతీమాలీవాల్ ()పై దాడి నేపథ్యంలో తాజాగా ఆన్‌లైన్‌లో ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. అది దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంటిలోనిదని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.అందులో మాలీవాల్.. భద్రతా సిబ్బందితో వాదిస్తున్నట్లు కనిపిస్తోంది. దీనిపై తాజాగా ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు."ప్రతిసారిలాగే.. ఈసారి కూడా ఈ రాజకీయ హిట్‌మ్యాన్ తనను తాను రక్షించుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించాడు. అసలు విషయం లేకుండా పోస్టులు, వీడియో ను ప్రచారం చేయడం ద్వారా.. ఈ నేరం నుంచి తనను తాను రక్షించుకోవచ్చని భావిస్తున్నారు. ఒకరిని కొడుతున్న వీడియో ఎవరు తీస్తారు..? ఆ ఇంటి సీసీటీవీ దృశ్యాలను తనిఖీ చేస్తే.. నిజం వెలుగులోకి వస్తుంది. నువ్వు ఇంక ఎంతకైనా దిగజారిపో, పైనుంచి దేవుడు అన్నీ చూస్తున్నాడు. ఒకరోజు అన్ని విషయాలు ఈ ప్రపంచం ముందుకువస్తాయి" అని స్వాతి పోస్టు పెట్టింది. అయితే ఇక్కడ హిట్ మ్యాన్ అని ఆమె ఎవరిని ప్రస్తావించారో తెలియాల్సి ఉంది .ప్రస్తుతం మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసుతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న ఆమ్‌ఆద్మీ పార్టీకి ఎన్నికల వేళ.. మాలీవాల్ కేసు ఇబ్బందికర పరిణామమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తనపై కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ దాడి చేసిన తీరును ఆమె వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆమె చెప్పిన విషయాలు సంచలనం కలిగిస్తున్నాయి. పంజాబ్ మంత్రులు మాత్రం బిభవ్‌ను వెనకేసుకొచ్చారు. ఆయన మంచి వ్యక్తి అని, ఈ కేసు ఒక కుట్ర అని ఆరోపించారు. నిన్న ఆయనపై కేసు నమోదు అయింది. ఈనేపథ్యంలో దిల్లీ పోలీసు బృందం ఆయన ఇంటికి వెళ్లి విచారిస్తోంది.

**కేజ్రీవాల్ నివాసానికి పోలీసులు**

ఈ దాడి కేసులో దిల్లీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకున్న కేజ్రీవాల్ నివాసానికి దిల్లీ పోలీసులు వెళ్లారు. వారితో పాటు ఫోరెన్సిక్ సిబ్బంది కూడా ఉన్నారు. లివింగ్ రూమ్‌లోని సీసీటీవీ ఫుటేజీని సేకరించడంతో పాటు సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేయనున్నారని తెలుస్తోంది. అలాగే కేజ్రీవాల్ భద్రతా సిబ్బందితో కూడా మాట్లాడనున్నారు.

## సంస్కరణల పేరుతో పన్నుల భారం

### ప్రజా సంక్షేమంలో తీరని నిర్లక్ష్యం

అనంతపురం,మే17

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలులో భాగంగా పేద ప్రజలపై పన్నుల భారం మోపి, పేదల నడ్డి విరుస్తున్నాయని పలు ప్రజా సంఘాలు విమర్శించారు. స్థానిక సంస్థలు విధించాల్సిన పన్నులను ప్రభుత్వాలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. నీటి, చెత్త పన్నులు పెంచుతూ వీధి కొళాయిలను తీసివేస్తున్నారని, చెత్తను తొలగిం చేందుకు ప్రయివేటు కంపెనీ లకు అప్పజెప్తుతున్నారని, దీని కార ంగా పేదలపై భారం పడుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలు చేసినా స్పందన లేదన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం వారి ఒత్తిడి మేరకు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకులు అరకొరగా సిమెంటు రోడ్లపై చెత్తను ఊడ్పించేసి అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన నిధులను తాము ఊడ్చు కుంటుంటారు. పంచాయతీ పరిధిలో మంజూరైన నిధులతో చేబట్టిన అభివృద్ధి పనులకన్నా ఆ నిధులను పాలకుల సొంత అభివృద్ధికే ఎక్కువ వెచ్చించు కున్నట్లు పంచాయతీలోని గ్రామాలను పరిశీలిస్తే ఎవ్వరికైనా అనుమానాలు రాక మానవు. ఇందుకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి అంటే గ్రామాల ప్రజలకు నీటి సరఫరాలో లోటు చేయకుండా చర్యలు చేబట్టడం, ప్రతి గ్రామంలోనూ రాత్రివేళల్లో విద్యుత్ స్తంభాలకు బల్బులు వుండే విధంగా చూసుకోవడం. అన్ని చోట్లా ప్రజలు వీటినే ఆశిస్తారు. పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు పెద్ద ఎత్తున మంజూరైనప్పటికి ఎవ్వరు కూడా పాలకుల్నిగానీ, అధికాం ‍ఎల్ని గాని ప్రశ్నించరు. గ్రామంలోని చేతి పంపులో నీళ్ళు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయంలోని అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైపులు తక్కువ పడ్డాయని పైపులు వేయడానికి బిల్లులు మంజూరు కావాలంటే సుమారు రెండు మాసాలు పడుతుండటంతో మేమేం చేయలేమని అధికారులు మాట దాట వేస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీలో నిధులు న్నప్పటికి వాటి వినియోగం కోసం మంజూరు చేయాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమని అధికా రులు తెలిపారు. కలెక్టర్ గ్రామాలకు అవసరమైన నీటి సరఫరా విషయంలో నిధులను మంజూరు చేసే విషయంలో జాప్యం చేయకుండా వెటనే స్పందిం చాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉండి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, ఎంపీ రఘురామ కృష్ణంరాజు శ్రీవారిని దర్శించుకున్నారు.



ఆంధ్ర ప్రగతి తిరుమల మే 17: శుక్రవారం తిరుమలకు చేరుకున్న ఎంపీ.. శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఎంపీ రఘురామకు అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ..ఏపీ ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయంపైఇ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 125 నుంచి 150 సీట్లలో కూటమి గెలుస్తుందన్నారు.వైసీపీ మాత్రం 25 నుంచి 40 సీట్లకు పరిమితం అవుతుందని చెప్పుకొచ్చారు. స్వామి సన్నిధిలో అబద్దాలు మాట్లాడనని అన్నారు. జగన్ మాట నిజమవుతుందో లేక తన మాట నిజమవుతుందో జూన్ 4వ తేదీ తెలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి మంచి రోజుల రావాలని ఆకాంక్షించారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయాలని స్వామి వారిని ప్రార్థించినట్లు రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు.